## మంత్రి వివేక్ వెంకటస్వామికి ఆహ్వాన పత్రిక అందజేత



మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

**వర్గల్, మార్చి 5 (ప్రభాతవార్త):** నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో ఈనెల 8వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను గురువారం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి అందజేశారు. ముందుగా అర్చకులు మంత్రికి వేద ఆశీర్వచనముతో పాటు స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పల్లెర్ల రవీందర్, కార్యనిర్వహణాధికారి రంగాచారి, సహాయకులు సుధాకర్, రిటైర్డ్ ఉప ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యులు, పురోహితులు గోపాలకృష్ణశర్మ పాల్గొన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

# వార్త

## మాదక ద్రవ్యాలు అమ్మితే కఠిన చర్యలు

**అల్లాదుర్గం, మార్చి 5, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అల్లాదుర్గంలోని దాక్‌బంగ్లా చౌరస్తా వద్ద గల దుకాణాల్లో గురువారం డాగ్ స్క్వాడ్ బృంధంచే ఎస్ఐ శంకర్ తనిఖీలు నిర్వహించారు. మత్తు పదార్థాలు అమ్మినా, రవాణా చేసినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవని శంకర్ హెచ్చరించారు.



హోటల్‌లో డాగ్ స్కాడ్‌తో తనిఖీలు చేస్తున్న పోలీసులు



జిజిహెచ్ నిర్మాణం పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

### జిజిహెచ్ నిర్మాణం పనులను పరిశీలించిన కలెక్టర్

**సంగారెడ్డి టౌన్, మార్చి 5, ప్రభాతవార్త:** జిల్లాలో ఆరోగ్య సేవలను మెరుగుపర్చే లక్ష్యంతో రూ. 273 కోట్లతో నిర్మిస్తున్న నూతన ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి భవనం పనులను గురువారం కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు. ఆసుపత్రి భవన నిర్మాణంతోపాటు మెడికల్ కళాశాలలో స్పోర్ట్స్ పనులను సమీక్షిస్తూ కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. నాణ్యతతో త్వరగా భవన నిర్మాణం పనులు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. మెడికల్ కళాశాలలో కొనసాగుతున్న క్రీడా అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. సిఎస్ఆదర్ నిధులతో నిర్మితమవుతున్న స్పోర్ట్స్ సదుపాయాలను మూడునెలల్లోగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోని తేవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంత్‌రావు, జిజిహెచ్ సూపరింటుండెంట్ డాక్టర్ మురళీకృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

### విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచాలి : డిఇవో



రోబోటిక్ నమూనాలను పరిశీలిస్తున్న డీఈవో విజయ

**పెద్దశంకరంపేట, మార్చి 5, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచే కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా విద్యాధికారి విజయ అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీసాయి చైతన్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రోబోటిక్ ఎక్స్పో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన రోబోటిక్ నమూనాలను పరిశీలించి అభినందించారు. ఈ సందర్భంగా డిఇఓ విజయ మాట్లాడుతూ ఆధునిక కాలంలో రోబోటిక్స్, సైన్స్ ప్రాజెక్టులు విద్యార్థుల్లో కొత్త ఆలోచనలు, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల ప్రతిభ వెలుగులోనికి వస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కలిగించి వారి సృజనాత్మకతను అభివృద్ధి చేస్తాయని అన్నారు. రోబోటిక్ ఎక్స్పోను వీక్షించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింతగా నిర్వహిస్తే విద్యార్థులలో సైన్స్, టెక్నాలజీ పై ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శేఖర్, రిటైర్డ్ ఎంఈఓ వెంకటేశం, ఎస్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్లు గంగాధర్ గౌడ్, భువనేశ్వర్ గౌడ్, శ్రీకర్ గౌడ్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### ఇన్‌స్పైర్ అవార్డుకు సాయివాణి ఎంపిక

**ఝరాసంగం, మార్చి 5, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పిఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థిని ఎ.సాయివాణి ప్రతిష్టాత్మకమైన ఇన్‌స్పైర్ అవార్డు-మనక్ కార్యక్రమానికి ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు తేనావతి తెలిపారు. మనక్ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం శాస్త్ర సాంకేతిక శాఖ నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. సాయివాణి తన వినూత్న శాస్త్రీయ ఆలోచలనలతో అవార్డుకు ఎంపికైందన్నారు. అవార్డుకు ఎంపికైన విద్యార్థిని సాయివాణిని ప్రిన్సిపాల్ టి.తేనావతి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థిని అవార్డుకు ఎంపిక కావడంపట్ల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ సాయివాణికి శుభాకాంక్షలు తెలిపారు.

### ధనసిరి విద్యార్థిని నిఖిత...

**జహీరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** 2025-26 విద్యా సంవత్సరానికిగాను కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్‌స్పైర్ ఆవారుల ఎంపికలో మండలపరిధిలోని ధనసిరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బి.నిఖిత ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పి.రమేష్‌కుమార్ పేర్కొన్నారు. టీచర్ జితేందర్‌ను, విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

99 రోజుల ప్రగతి ప్రణాళికలో

### ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి

**సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్**

**హుస్నాబాద్ రూరల్, మార్చి 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 99 రోజుల ప్రణాళికలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ తాటి మల్లిఖార్జున్‌గౌడ్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులకు, వార్డ్ ఆఫీసర్లకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల ప్రణాళికలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా భాగస్వాములై పనిచేయాలని సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా ఉంచడంలో మున్సిపల్ సిబ్బంది తమ వంతు బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. సమావేశంలో ఇన్చార్జి మేనేజర్ సంపత్‌రావు, టీఓ రోహిత్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, మెప్మా ఎడిఎంసి సంతోషిమాత, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

# 6 నుంచి 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణపై ఎంపిడిఓలు, పంచాయతీరాజ్ ఎఈలు, ఏపిఎంలకు జిల్లా కలెక్టర్ జూమ్ సమావేశం ద్వారా దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖలకు నిర్దేశించిన పనులను వారికి కేటాయించిన వారాలో 99 రోజల యాక్షన్ ప్లాన్‌ను ప్రకారం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలుచేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వం అందజేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు విద్య, వైద్యం, వనమహోత్సవం, తాగునీటి సరఫరా, సన్న బియ్యం, రైతు భరోసా, మహాలక్ష్మీ, గృహలక్ష్మీ, రూ.500 గ్యాస్ సబ్సిడి, సన్న వడ్లకు రూ.500 బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, హాస్టల్‌లలో డైట్ చార్జీల పెంపు, పారిశుద్ధ్యం ఇతరత్ర కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులతో కలిసి ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో పలు పథకాల ద్వారా లబ్ధిపొందిన వివరాలను ఫ్లెక్సీలు వేయాలన్నారు. ఇందిరమ్మ గృహ ప్రవేశాలు రూఫ్ స్థాయిలో ఉన్నవి పూర్తి చేయించాలని ఎంపిడివోలను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో గూడు లేని పేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వలన్నారు. ఈనెలలో ఎంజిఎన్‌ఆర్ఈజీఎస్ పనలు పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.



వెల్దుర్తిలో పొంగి పొర్లుతున్న చెక్ డ్యామ్

### పొంగిపొర్లుతున్న చెక్ డ్యాములు

**వెల్దుర్తి, మార్చి 5, ప్రభాతవార్త :** మండలంలోని హల్దీవాగులో చుక్క నీరు లేకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వేసవి కాలంలో ఎండల్లో గోదావరి నీరు విడుదల చేయడంతో హల్దీ వాగులో జలకళ సంతరించుకుంది. రైతులకు నీరు విడుదలకావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. దీంతో భూకర్భ జలాలు సమృద్ధిగా ఉంటాయని పంటలకు సరిపోతాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. మండలంలోని ఆల్ ది ప్రాజెక్ట్ నుండి చెక్ డ్యాములు నిండాయి. గురువారం గంగమ్మ పరిసర ప్రాంతంలో ఉన్న చెక్ డ్యామ్‌లోకి నిండుగా నీరుచేరగా చెక్ డ్యామ్ పొంగిపొర్లుతుంది. దీంతో నీరు దిగువ ప్రాంతానికి వెళుతుండడంతో ప్రజలు చూడడానికి తండోపతండాలుగా తరలివచ్చారు. ప్రభుత్వం నీరు విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

### రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని కలిసిన ఎంపి

**నారాయణఖేడ్, మార్చి 5 ప్రభాతవార్త :** రాజ్యసభకు ఎన్నికైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య సలహాదారు వేమ్ నరేందర్‌రెడ్డిని మైనారిటీ శాఖ మంత్రి అజరుద్దీన్ గారు, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



వేం నరేందర్‌రెడ్డిని కలిసిన ఎంపి సురేష్‌కుమార్ షెట్కార్.




మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

### అంగన్‌వాడీ పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలి

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పేదపిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా పర్యవేక్షణ చేయాలని, ఖాళీగాఉన్న టీచర్, ఆయా పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంటకయ్య సూచించారు. కలెక్టరేట్‌లో గురువారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహించి జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆశయం మేరకు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం, అన్ని సంక్షేమ హాస్టళ్లలో పౌష్టికాహారం అందించాలన్నారు. జిల్లాలో అత్యధిక విద్యార్థులుఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఒకటైన పోతిరెడ్డిపేట జిల్లా పరిషత్ స్కూల్‌లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు.

జాతీయ ఆహార భద్రత చట్టాన్ని పకడ్బందీగా

### అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ హైమావతి

జాతీయ ఆహార భద్రత చట్టం 2013ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆదేశించారు. జిల్లాలోని 26 మండలాలలో 686 చౌక ధరల దుకాణాల పరిధిలో 3 లక్షల 33,332 ఆహార భద్రత కార్డుల ద్వారా 10 లక్షల 37 వేల 262 మంది లబ్దిదారులకు ప్రతి నెల 6,583 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, సంక్షేమ హాస్టళ్లలో, గురుకుల విద్యాసంస్థలలో ఆహారం, అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందన్నారు. పాఠశాలలకు సరఫరా చేసే సన్న బియ్యంలో నాణ్యత లోపించకుండా చూసుకోవాలన్నారు. జిల్లాలో జరిగే క్రయ విక్రయాలలో తూనికలు, కొలతలతో మోసంతో ప్రజలు ఇబ్బంది పడకుండా తనిఖీలు చేయాలని తూనికలు, కొలతల అధికారులను ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి తనూజ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ గోపికృష్ణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య, డిఎంఅండ్‌హెచ్‌ఓ ధనరాజ్, తూనికలు, కొలతల అధికారి శివరంజని, డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి శారద, ఎస్సీ, బిసి, మైనార్టీ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్

### 99 రోజుల ప్రణాళికపై మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం

**గజ్వేల్, మార్చి 5 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మున్సిపాలిటీ పరిధిలోని 99 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకటగోపాల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ కళ్యాణ్‌కార్ పద్మాబాయి నర్సింగరావులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రణాళికలో చేయవలసిన ప్రత్యేక పారిశుధ్య పనుల గురించి, పెండింగ్‌లో ఉన్న ఫైల్స్, ఈనెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు అన్ని పనులను, సమస్యలను పూర్తి చేయడం గురించి సమీక్ష సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. గురువారం ఉదయం 9 గంటలకు ఇందిరాపార్కు చౌరస్తా నుండి కోటమైసమ్మ వరకు ర్యాలీ నిర్వహించడంతోపాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేశం చదవడం, 99 రోజుల యాక్షన్ ప్లాన్‌ను విజయవంతం చేయడం కోసం ప్రతిజ్ఞ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన కొన్యాల బాల్‌రెడ్డి

**ములుగు, మార్చి 5(ప్రభాతవార్త):** సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు కొన్యాల బాల్‌రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కార్మిక శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామిని గురువారం హైదరాబాద్‌లోని కార్యాలయంలో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సేవకు, ప్రజా సంక్షేమం కోసం పరితపించే వ్యక్తిని జిల్లా ఫోరం అధ్యక్షునిగా ఎన్నుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత మొదటిసారి జిల్లా ఇంచార్జ్ మంత్రిని కలువడం సంతోషంగా ఉందన్నారు.



మంత్రి వివేక్ వెంకటస్వామితో కొన్యాల బాల్‌రెడ్డి

### చిరుత దాడిలో లేగదూడ మృతి

**కాజిపల్లి అటవీ ప్రాంతంలో కలకలం**

**జిన్నారం, మార్చి 5, ప్రభాతవార్త :** జిన్నారం మండలం గడ్డపోతారం పురపాలక సంఘం పరిధిలోని కాజిపల్లి అటవీ ప్రాంతంలో చిరుత మళ్లీ భయాందోళన సృష్టించింది. శుక్రవారం కాజీ చెరువు సమీపంలో మేత మేస్తున్న లేగదూడపై దాడిచేసి చంపింది. చిరుత లేగదూడను చంపుతుండగా సమీపంలో ఉన్న గొర్రెల కాపరి గమనించాడు. వెంటనే గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలానికి చేరుకుని అటవీశాఖ అధికారులకు తెలియజేశారు. కాజిపల్లి అటవీ ప్రాంతంలో చాలా రోజులుగా చిరుత సంచరిస్తోందని స్థానికులు చెబుతున్నారు. వరుసగా జరుగుతున్న ఘటనలతో గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంది. మృతి చెందిన లేగదూడ కాజిపల్లి గ్రామానికి చెందిన రైతు గద్దె కృష్ణదిగా గుర్తించారు.

### ఐదుగురికి రూ. 50 వేల జరిమానా

**గజ్వేల్ టౌన్, మార్చి 5 (ప్రభాతవార్త):** మద్యం తాగి వాహనాలు నడిపిన ఐదుగురికి రూ.50వేల జరిమానా విధించి నట్లు ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు. గజ్వేల్‌లోని పలు ప్రాంతాల్లో కొన్నిరోజుల క్రితం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండ గా మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఐదుగురిని గురువారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ముందు హాజరుపరచగా విచారణ జరిపి రూ.50వేల జరిమానా విధించినట్లు తెలిపారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఐదుగురికి రూ.25వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

# 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'ను విజయవంతం చేయాలి

**సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్యా**




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ, మార్చి 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజులపాటు చేపట్టనున్న ప్రజాపాలన 'ప్రగతి ప్రణాళిక' కార్య క్రమాన్ని విజయవంతం చేసేలా సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై జిల్లాలో నిర్వహించాల్సిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై గురువారం కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశంలో జరిగింది. అలాగే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండలస్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు. సమావేశంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్య మని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా పథకాలు అమలుచేయాలని సూచించారు. గ్రామస్థాయినుంచి జిల్లా స్థాయివరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత కాలపరిమితిలో లక్ష్యాలను సాధించాల్సిన బాధ్యత ఉందని వెల్లడించారు. ప్రతి జిల్లా అధికారి ప్రభుత్వం నుంచి వచ్చినఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సమర్థవంతంగా అందేలా కృషి చేయాలని సూచించారు. పది అంశాలపై ప్రత్యేక కార్యాచరణ మార్చి 6నుంచి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

1) మార్చి 6 నుంచి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడిపొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి ముక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్తనిర్మూలన, ప్రభుత్వ భవనాల శుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు.

2) ఏప్రిల్ 6 నుంచి 11వ తేదీ వరకు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు, చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు.

3) ఏప్రిల్ 13 నుంచి 18 వరకు పోలీస్ శాఖ, రవాణా శాఖల ఆధ్వర్యంలో రహదారి నియమాలపై అవగాహన, ప్రమాద స్థలాల గుర్తింపు, విద్యార్థుల్లో రహదారి, రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల పై ప్రత్యేక తనిఖీలు చేపడతారు.

4) ఏప్రిల్ 20 నుంచి 25 వరకు సంక్షేమ పథ కాల అమలు అంశంపై ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనారిటీ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం, హాస్టళ్లలో పరిశుభ్రత, గృహ పథకాల పురోగతిపై పర్యవేక్షణ చేస్తారు. లబ్దిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

5) ఏప్రిల్ 27నుంచి మే 2వరకు బాలల రక్షణ, పిల్లల భద్రతపై అవగాహన, మత్తుపదార్థాల దుష్ప్రభావాలపై కార్యక్రమాలు, సహాయ కేంద్రాల ప్రచారం, పాఠశాలల్లో కమిటీలు ఏర్పరచడం అవగాహన కార్యక్రమాల చేపట్టాలి.

6) మే 4 నుంచి మే 9 వరకు రైతులు వ్యవసా యం అంశంపై రైతులకు పంట సూచనలు, బీమా- సహాయ పథకాల వివరణ, మట్టి విశ్లేషణ, సాగు నీటి-విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కార చర్యలు చేపడతారు. ఎరువులు, విత్తనాల లభ్యత, సాగునీరు, విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

7) మే 11 నుంచి 16వ తేదీ వరకు పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ, వసతి శుభ్రత, పోటీ పరీక్షలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

8) మే 18 నుండి 23 వరకు యువత, క్రీడలు అంశంపై క్రీడాపోటీలు, యువజనోత్సవాలు, యోగా, ఉపాధి మేళా, కళాశాలల్లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారు.

9) మే 25 నుండి 30 వరకు మహిళలు ఆంశం పై మహిళా సాధికారత, స్వయంఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, పోషణ అవగాహన, బాల్య వివాహాలను నిరోధించడం, మహిళల భద్రత, వృద్ధులకు సేవలవంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

10) జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణం అంశం పై ప్లాస్టిక్ నిషేధం, మొక్కల సంరక్షణ, వన మహోత్సవ ఏర్పాట్లు, పర్యావరణ అవగాహన ర్యాలీలు, పాఠశాలల్లో పోటీలు నిర్వహిస్తారు. ఈ 99 రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియో జకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలలో ఐదుదశల్లో అమలు చేయబడుతుందని తెలిపారు. మార్చి 6న మెదక్ జిల్లా కలెక్టరేట్‌లో ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో కార్యాచరణపై గౌరవ మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచా లని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్య వేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఇన్‌చార్జ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్, డీఆర్డీఓ జ్యోతి, డీడబ్ల్యూఓ లలితకుమారి, జిల్లా వైద్యాధికారి వసంతరావు, హౌసింగ్ పీడీ చలపతిరావు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

## తంపులూర్‌లో శివపార్వతుల కల్యాణోత్సవం



తంపులూర్‌లో శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**టేక్మాల్, మార్చి 5, ప్రభాతవార్త:**
టేక్మాల్ మండలపరిధిలోని తంపులూరు గ్రామంలో శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయ నాలుగో వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం శివపార్వతుల కల్యాణోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు, అభిషేకాలను నిర్వహించారు. ఆలయ ఆవరణంలో నిర్వహించిన శివపార్వతులకల్యాణోత్సవానికి భక్తులు అధికసంఖ్యలో విచ్చేశారు. అనంతరం గ్రామంలో విగ్రహాలను ఊరేగించారు. ఊరేగింపు సందర్భంగా స్వాములు చేసిన విన్యాసాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పూజా కార్యక్రమాలకు విచ్చేసిన భక్తజనానికి తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తి గీతాలతో శివాలయమంతా శివనామస్మరణతో మారుమోగింది. ఇందులో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## సంగీత వాయిద్యాలలో శిక్షణ అమూల్యమైన అవకాశం




విద్యార్థులకు సంగీత శిక్షణనిస్తున్న నరేంద్ర

**వెల్దుర్తి, మార్చి 5, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలల్లో సంగీత వాయిద్యాలలో శిక్షణ అనేది విద్యార్థులకు ఒక అమూల్యమైన అవకాశం అని స్థానిక జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య అన్నారు. గురువారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని పిఎంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల వెల్దుర్తినందు సంగీత వాద్యాలైన తబలా, డోలక్, హార్మోనియం, వయోలిన్, సంగీతంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నరేంద్ర ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలోభాగంగా పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్తర్వులను ధిక్కరించిన కంపెనీపై చర్యలు తీసుకోవాలి

**-అధికారులకు వినతిపత్రం అందించిన కౌన్సిలర్ బి.సంజీవరెడ్డి**



ప్రహరీ గోడ నిర్మిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, మార్చి 5, ప్రభాతవార్త:**
హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ పేదలకు ప్రభుత్వం కేటాయించిన భూములను ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మాణం చేస్తున్న ఓ పరిశ్రమపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చినట్లు గుమ్మడిదల మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ బి.సంజీవరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1984 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం గుమ్మడిదల మండలం అన్నారం గ్రామంలోని సర్వే నంబర్ 261/1లో ఉన్న మొత్తం 273 ఎకరాల ప్రభుత్వ భూమిలోభాగంగా వివిధ అవసరాలకోసం భూములను కేటాయించిందన్నారు. ఇందులో సుమారు 108ఎకరాలను సన్నకారు చిన్నకారు రైతులకు, 5ఎకరాలను ఇళ్లులేని పేదలకు కేటాయించినట్లు తెలిపారు. అదేవిధంగా 1 ఎకరం హనుమాన్ ఆలయానికి, 2ఎకరాలు ఈద్గాహ్‌కు, 2ఎకరాలు శ్మశాన వాటికకు, 2ఎకరాలు ఖబ్రస్థాన్‌కు, 1ఎకరం చర్చికి కేటాయించినట్లు వివరించారు. ఇక 613 ఇందిరమ్మ ఇళ్లనిర్మాణం కోసం 25ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిందని, అలాగే దేవాలయాల పార్కింగ్ అవసరాల కోసం మరో 5ఎకరాలను కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం పేదలకోసం, సామాజిక అవసరాలకోసం ఇచ్చిన ఈభూములను ఓ పరిశ్రమ తమ రియల్ ఎస్టేట్ వ్యాపారంకోసం అక్రమంగా ఆక్రమించి ప్రహరీగోడ నిర్మాణం చేపడుతోందని ఆరోపించారు. ఈచర్యలు హైకోర్టు ఉత్తర్వులను కూడా ధిక్కరించినట్లేనని ఆయన పేర్కొన్నారు. అందువల్ల వెంటనే ఆ పనులను నిలిపివేసి, ఆక్రమణదారులపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకొని పేదలకు ప్రభుత్వం ఇచ్చిన భూములను రక్షించాలని ఆయన అధికారులను కోరారు. అలాగే బాధితులకు న్యాయంజరిగేలా ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని కౌన్సిలర్ బి.సంజీవరెడ్డి విజ్ఞప్తిచేశారు.

## దుండగులను శిక్షించాలి

**పాపన్నపేట, మార్చి 5, ప్రభాతవార్త:**
మహాత్మగాంధీ విగ్రహాన్ని అవమానపరచి ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని పాపన్నపేట మండల యువజన నాయకులు ఉప్పల మహేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులకు ఓ ప్రకటనలో మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో గల మహాత్మా గాంధీ విగ్రహంపై గుర్తు తెలియని దుండగులు ముఖంపై పెండ, చెప్పులు వేసి అవమానించడం అమానుషం అన్నారు. ఈ చర్యకు పాల్పడిన గుర్తు తెలియని దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఉప్పల మహేష్ పేర్కొన్నారు.

## విస్తృతంగా ఆరోగ్య శిబిరాలు

**-ఇకనుండి ఇంటింటికి వైద్యసేవలు అందిస్తా**
**-ప్రముఖ సంఘసేవకులు డాక్టర్ మోహన్‌నాయక్**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మోహన్‌నాయక్

**రామాయంపేట, మార్చి 5, ప్రభాతవార్త:**
కొన్నాళ్లుగా తాను విస్తృతంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటుచేసి, ఉచిత పరీక్షలతోపాటు మందులు పంపిణీ చేస్తున్నానని ప్రముఖ సంఘసేవకులు, కాంగ్రెస్‌నేత డాక్టర్ మోహన్‌నాయక్ అన్నారు. గురువారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరితో కలిసి మోహన్‌నాయక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నాళ్లుగా తాను మెదక్ నియోజకవర్గంలోని పలుగ్రామాల్లో ప్రజలకోరిక మేరకు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్యపరీక్షలు చేయనున్నామన్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుల కోరిక మేరకు గడపగడపకు వైద్య పరీక్షలు చేపడతామని మోహన్‌నాయక్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు, దేవుని రంజిత్, మాజీ కౌన్సిలర్ దేమె యాదగిరి, నాయకులు ఫ్లోవెల్ కిష్టారెడ్డి, దాకి స్వామి, సారుగు లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

# జగద్గురువు ఆదిశంకరాచార్య విగ్రహావిష్కరణ

**-శంకరాచార్య విగ్రహావిష్కరణలో సిద్ధేశ్వరానందగిరి**



ఆదిశంకరాచార్య విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

**ఝరాసంగం, మార్చి 5, ప్రభాతవార్త:**
భారతీయ సనాతన ధర్మాన్ని ప్రచారం చేసిన జగద్గురువు ఆదిశంకరాచార్య అని మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలోని శ్రీదత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి 1008 వైరాగ్యశిఖామణి, అవదూతగిరి మహారాజ్(అప్పగారు) మహామండలేశ్వర్, డాక్టర్ సిద్ధేశ్వరానందగిరిమహారాజ్‌లు పేర్కొన్నారు. గురువారం ఆశ్రమ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన జగద్గురు ఆదిశంకరాచార్య విగ్రహాన్ని ఆశ్రమ మాతృశ్రీ అనసూయ మాత ఆవిష్కరించారు. ఉదయం శంకరాచార్య విగ్రహాన్ని అందంగా అలంకరించిన పల్లకీలో ప్రతిష్ఠించుకుని భజనలు చేస్తూ గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల దేవాలయ కమిటీలు సహకరించినా, దత్తగిరి చారిటబుల్ ట్రస్టును సంప్రతించినా ఆదిశంకరాచార్య విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు ముందుకువస్తామని దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం ప్రకటించారు. అల్లాడి వీరేశం అందచేస్తున్న సేవలకు గుర్తింపుగా రంబాపురి జగద్గురువు దానవిశారద బిరుదును అందించారు. విగ్రహాల ఏర్పాటుకు తనవంతు సహకరిస్తానని కాంగ్రెస్‌నేత ఉజ్వల్‌రెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో తడూల్ ఆశ్రమ పీఠాధిపతి రాజేశ్వరశివాచార్య, విశ్వమానవ ధర్మప్రచార పరిషత్ సభ్యులు నీల వెంకటేశం, పునీల్‌మహారాజ్, నర్సింగ్‌రావు, రాజుపాటిల్, ప్రసాద్, సాయిరెడ్డి విఠల్‌రెడ్డి, బెజుగం రాజయ్య, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహాలను ధ్వంసం చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-ఆర్యవైశ్యసంఘం**

**నారాయణఖేడ్, మార్చి 5, ప్రభాతవార్త:**
జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాలను ధ్వంసం చేసినవారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు మునిగాల మాణిక్‌ప్రభు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోటగిరి సతీష్, పట్టణ అధ్యక్షులు దారం క్రిష్ణమూర్తి, ఆర్యవైశ్యసంఘం బాధ్యులు సత్యనారాయణ, వీరేశలింగం, నగేష్, ఆత్మకూరి రాజు, వాసవిక్లబ్ బాధ్యులు సాయి, రమేష్, మహేష్‌లు గురువారం ఒక ప్రకటనలో కోరారు. మెదక్ జిల్లా కేంద్రంతోపాటు తూప్రాన్ సమీపంలోని తాతపాపనపల్లిలో గాంధీ విగ్రహాలను ధ్వంసం చేశారన్నారు. ఈ రెండువిగ్రహాల ధ్వంసం విధానం చూస్తుంటే పథకం ప్రకారమే విగ్రహాలను ధ్వంసం చేస్తున్నట్లు అనుమానం కలుగుతుందన్నారు. అందువల్ల ప్రభుత్వం విగ్రహాలను ధ్వంసం చేస్తున్నవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.

## జాతిపిత విగ్రహాలను ధ్వంసం చేస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు బోర్లపు శ్రీనివాస్‌గుప్త**

**నర్సాపూర్, మార్చి 5, ప్రభాతవార్త:**
మహాత్మాగాంధీ విగ్రహాలను ధ్వంసం చేస్తున్నవారిపై కఠినచర్యలు తీసుకోవాలని మెదక జిల్లా ఆర్యవైశ్య మహాసభ పక్షాన మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు బోర్లకు శ్రీనివాస్‌గుప్త ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గురువారం నర్సాపూర్‌లో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన మెదక్‌తో పాటు తూప్రాన్ సమీపంలోని తాతపాపనపల్లిలో మహాత్మాగాంధీవిగ్రహాలను పథకం ప్రకారం ధ్వంసంచేసి అవమానపరిచారన్నారు. ఈవిషయంలో ప్రభుత్వం తక్షణం స్పందించి మెదక్ పట్టణంతోపాటు తాతపాపనపల్లిలో జరిగిన గాంధీ విగ్రహాలను ధ్వంసం చేసినవారిని గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. ఇలాంటి ఘటనలు ఇకముందు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో ఆర్యవైశ్య సంఘాలతోపాటు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని బోర్లపు శ్రీనివాస్‌గుప్త హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మిరియాల చంద్రశేఖర్‌గుప్త, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమైక్య భవనం భూమిపూజ చేసిన మున్సిపల్ చైర్మన్



భూమిపూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ నగేష్‌శెట్కార్

**నారాయణఖేడ్, మార్చి 5, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ మండలంలోని చప్టా (కే) గ్రామంలో నూతన గ్రామ సమైక్య భవనం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ పాల్గొని భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ అభివృద్ధికి గ్రామ సమైక్య భవనం ఎంతో ఉపయోగపడుతుందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బస్వారాజ్, వార్డ్ మెంబర్ నందు, పండరి రెడ్డి, కిరణ్, పీఆర్ ఏఈ విద్యాసాగర్ రెడ్డి, ఏపీఎం సీసీ, గ్రామ సమైక్య సంఘం లీడర్లు, వీఓఏలు, మాజీ ఎంపీటీసీ మారుతీ నాయక్, నాగాయ్యస్వామి, ఉమాకాంత్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను సాధించాలి

**-మండల విద్యాధికారి తారాసింగ్**




విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పిస్తున్న ట్రైనర్స్

**నర్సాపూర్, మార్చి 5, ప్రభాతవార్త:**
విద్యార్థులు ధైర్యంగా ఉండి ఆత్మవిశ్వాసంతో పట్టుదలతో చదివి తాము ఎంచుకున్న లక్ష్యాలను సాధించాలని నర్సాపూర్ మండల విద్యాధికారి తారాసింగ్ అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని పిఎంశ్రీ జడ్‌పిహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో విద్యార్థుల కోసం కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి తారాసింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో సైకాలజిస్ట్ అండ్ లైఫ్ స్కిల్స్ ట్రైనర్ సమతాకుమార్, లైఫ్ కోచ్ అండ్ స్కిల్ ట్రైనర్ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గైడెన్స్‌పై అవగాహన కల్పించి విలువైన మార్గదర్శనం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, ఒత్తిడి నిర్వహణ, సానుకూల ఆలోచన వంటి విషయాలపై అవగాహన కల్పించారు. అలాగే చదువుకునే సమయంలో ఒత్తిడిని ఆందోళనలు ఎలా నియంత్రించుకోవాలో వివరించారు. గర్ల్ చైల్డ్ ఎంపవర్‌మెంట్‌పై వారు మాట్లాడుతూ బాలికలు విద్యలో ముందుండాలన్నారు. ఈసందర్భంగా ఎంఈఓ తారాసింగ్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆసక్తి, ప్రతిభలను గుర్తించి సరి అయిన కెరీర్ దిశగా ముందుకుసాగాలని అలాగే క్రమశిక్షణ సమయపాలన పాటించి పట్టుదలతో విజయానికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ జిల్లా నాయకులు సామ్యానాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విట్టల్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆర్డీఓ రామకృష్ణను కలిసిన నాయకులు



నూతన ఆర్డీవో రామకృష్ణను కలిసిన సర్పంచి, నాయకులు

**నర్సాపూర్, మార్చి 5, ప్రభాతవార్త:**
నర్సాపూర్‌కు నూతన ఆర్డిఓగా పదవీబాధ్యతలు తీసుకున్న ఆర్డీవో రామకృష్ణను గురువారం నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రం శివంపేట సర్పంచి రాజీపేట వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పబ్బ రమేష్‌గుప్తలు మర్యాదపూర్వకంగా ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో రామకృష్ణను కలిశారు. ఈసందర్భంగా ఆయనను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా గ్రామంలోని ఉన్న సమస్యలపై అలాగే మండల సమస్యలపై ఆయన దృష్టికితీసుకెళ్లారు. ఆర్డీవో సానుకూలంగా స్పందించి భూసమస్యలు తదితరసమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు రాజీపేట వెంకటేశ్వర్లు, పబ్బ రమేష్‌గుప్తలు తెలిపారు.

## భూసార పరీక్షలపై రైతులకు అవగాహన




గొంగ్లూర్ రైతువేదికలో రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

**పుల్‌కల్, మార్చి 5, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని గొంగ్లూర్‌లోని రైతువేదికలో ఆత్మ సౌజన్యంతో కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్త స్వామి, శ్రీకాంత్‌లు భూసార పరీక్ష కార్డు ఆధారిత ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. సిఫార్సు చేసిన మోతాదులోనే రసాయన ఎరువులు వాడాలన్నారు. సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్టె, జీవ ఎరువులను సమన్వయంగా ఉపయోగించాలన్నారు. నానో యూరియా స్ప్రే చేస్తే నత్రజని వినియోగం సామర్థ్యం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వంశీకృష్ణ, అంజుమ్, ఆత్మ సిబ్బంది, అజిత్, రైతులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి**

**జోగిపేట, మార్చి 5, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో పేదలసంక్షేమమే కాంగ్రెస్‌ప్రభుత్వ ధ్యేయమని జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జనగ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం జోగిపేట తహసీల్దారు కార్యాలయం ఆవరణలో మండలపరిధిలోని పలుగ్రామ పంచాయతీల పరిధిలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇక నియోజకవర్గం విషయానికి వస్తే మంత్రి దామోదర్ రాజనర్సింహ ఇప్పటికే అభివృద్ధి పనులు కోసం కొన్నివందల కోట్ల నిధులు మంజూరు చేయటంతోపాటు, అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అందోలు నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. అనంతరం లబ్దిదారులకు చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో తహసీల్దారు మధుకర్‌రెడ్డి, పలుగ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళారైతుకు గడ్డికట్టే యంత్రం పంపిణీ




మహిళారైతుకు గడ్డికట్టే యంత్రాన్ని అందజేస్తున్న అధికారులు

**పెద్దశంకరంపేట, మార్చి 5, ప్రభాతవార్త:**
మండలంలోని వీరోజిపల్లి గ్రామానికి చెందిన మహిళారైతు మన్నే రేణుకకు ప్రభుత్వం సబ్సిడీపథకం ద్వారా మంజూరైన గడ్డికట్టే యంత్రాన్ని గురువారం తహసీల్దార్ ప్రభుదాస్, ఎంపిడివో క్రాంతి కమార్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ సబ్సిడీపథకాల ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయపరికరాలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ యంత్రాన్ని సద్వినియోగం చేసుకొని పశుసంవర్ధక రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని మహిళారైతు మన్నే రేణుకకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు ఉపయోగించుకొని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని కోరారు. ఇంకా ఆసక్తి గల రైతులు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద ఈనెల 10వరకు దరఖాస్తుచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగం కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్, నాయకులు నారాగౌడ్, దాచ సంగమేశ్వర్‌లు పాల్గొన్నారు.

## ప్రధానం కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్

**సిర్గాపూర్, మార్చి 5, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని నాగంపల్లి గ్రామానికి చెందిన మాలిపటేల్ అంబదాస్ కుమార్తె వివాహాన్ని పురస్కరించుకుని గురువారం నిర్వహించిన ప్రధానం కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్‌కుమార్‌శెట్కార్ పాల్గొని నూతన వధువును దీవించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ నగేష్‌కుమార్‌శెట్కార్ వెంట నాయకులు బాపురావు, వెంకట్‌రావు తదితరులు ఉన్నారు.

## ప్రశ్నే పురోగతికి సోపానం

**-సిసిఎంబి పూర్వ డైరెక్టర్ మోహన్‌రావు**



జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

**పటాన్‌చెరు, మార్చి 5, ప్రభాతవార్త:**
ప్రశ్నించే స్ఫూర్తి, ఉత్సుకత శాస్త్రీయ పురోగతికి సోపానాలని బిట్స్ పిలాని హైదరాబాదు బయోలాజికల్ సైన్సెస్ విభాగాధిపతి, సీనియర్ ప్రొఫెసర్ ఎమెరిటస్, హైదరాబాదులోని సెల్యులార్, మాలిక్యులర్ బయాలజీ కేంద్రం (సిసిఎంబి) పూర్వ డైరెక్టర్ సిహెచ్.మోహన్‌రావు అన్నారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గురువారం ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన కీలకోపన్యాసం చేశారు. ప్రముఖ వృక్షశాస్త్రజ్ఞురాలు ఎడవలేత్ కక్కాట్ జానకి అమ్మాల్, భారతదేశపు మొట్టమొదటి మహిళా వైద్యురాలిగా నిలిచిన ఆనందిబాయి గోపాల్‌రావ్‌జోషి వంటి భారతీయ మహిళాశాస్త్రవేత్తల విశేషకృషిని గౌరవించేందుకు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ప్రొ.మోహన్‌రావు గీతంలోని మూర్తి ల్యాబ్‌ను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా, డాక్టర్ మోహన్‌రావు బయోటెక్నాలజీ, ఫుడ్ ఇంజనీరింగ్ లాబొరేటరీని కూడా ప్రారంభించారు. ఆ తరువాత లైఫ్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఫార్మసీ విభాగాల అధ్యాపకులతో ముఖాముఖి చర్చించారు. కార్యక్రమంలో గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొ. డిఎస్.రావు, విశిష్ట ఆచార్యులు డాక్టర్ ఎస్.చంద్రశేఖర్, డాక్టర్ బివిఆర్ టాటా, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు. వివిధ డిగ్రీ కళాశాలల నుంచి 500మంది విద్యార్థులు ఈ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది.

## సింగర్స్‌కి బహుమతుల్ని అందజేసిన సినీ గేయ రచయిత చంద్రబోస్

**కూకట్‌పల్లి, మార్చి 5, ప్రభాతవార్త :**
కూకట్‌పల్లిలోని ప్రేకాస స్టూడియోలో నిర్వహించిన పాటల పోటీ ల్లో గెలుపొందిన గాయకులకు ఆస్కార్ విన్నర్ సినీగేయరచయిత చంద్రబోస్, సింగర్ కొప్పోలు ప్రవీణ్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబోస్ మాట్లాడుతూ నేటితరం యువత తెలుగుపాటలోని కమ్మదనాన్ని తమగళంతో శ్రావ్యంగా ఆలపిస్తున్నారని అన్నారు. పాటల పోటీలో విజేతలు ముమ్ముందు మరిన్ని మంచి పాటలు పాడి శ్రోతల మన్ననల్ని అందుకోవాలని ఆకాంక్షి ంచారు. పాటల పోటీలను నిర్వహించిన ప్రేకాస స్టూడియో నిర్వాహకులు కాశీ జొన్నవిత్తుల, సబిత మట్ల, ప్రేమ్ సాగర్ ఇర్లాలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. పోటీలు తమలో ఉన్న నైపుణ్యాన్ని మరింత పెంపొందిస్తుందన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియ సెల్ అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లును సన్మానించారు. ఇక్కడ స్టూడియోలో ఏర్పాటుచేసి గాయనీగాయకులకు అందుబాటులోకి తీసుకువచ్చారని చంద్రబోస్ తెలిపారు. ప్రేకాస నిర్వాహకులు నిర్వహించిన ప్రేకాస ఐకాన్ సింగింగ్ కాంపిటీషన్ సీజన్ వన్‌కి జడ్జిగా ప్రవీణ్‌కుమార్ కొప్పుల వ్యవహరించారు. ఫైనల్‌రోజున ముఖ్యఅతిథిగా ఆస్కార్ విన్నర్ చంద్రబోస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేకాస నిర్వాహకులు సబిత మట్ల, ప్రేమ్ సాగర్ లు పాల్గొన్నారు.

## 2026 పరాభవ నామ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**చిక్కడపల్లి మార్చి 5 (ప్రభాతవార్త) :** ప్రముఖ జ్యోతిష్య శాస్త్రవేత్త, కల్యాణానంద పీఠం అధిపతి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, బ్రహ్మశ్రీ డాక్టర్ పులిగడ్డ హనుమంతరాయశర్మ రూపొందించిన 2026 శ్రీపరాభవ నామ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది. భక్తి, ఆధ్యాత్మికత కచ్చితమైన తిథి, నక్షత్ర గణితంతో కూడిన ఈ క్యాలెండర్ సామాన్య భక్తులకు, పండితులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దృక్‌సిద్ధాంతం ప్రకారం పండుగలు, పర్వదినాలు, గ్రహణాల వివరాలను క్షుణ్ణంగా పొందుపరిచారు. కల్యాణానంద పీఠం ఆధ్వర్యంలో ప్రతి ఏటా లోకకళ్యాణం కోసం జ్యోతిష్య మార్గదర్శకాలను హనుమంతరాయశర్మ అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్తలు, పీఠం ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని హనుమంతరాయశర్మ కృషిని కొనియాడారు. ఈ క్యాలెండర్ త్వరలోనే అన్నిప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాల్లో అందుబాటులోకి రానుంది.

## క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరిలో అవగాహన అవసరం

**..డాక్టర్ యు.ఆజాద్ చంద్రశేఖర్**

**చిక్కడపల్లి మార్చి 5 ప్రభాతవార్త :** క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరిలో అవగాహన చాలా అవసరమని ప్రముఖ సర్జికల్ ఆంకా లజిస్ట్, దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డా. యు. ఆజాద్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం విద్యా నగర్ లోని హాస్పిటల్ ఆధ్వర్యంలో కాన్సర్ పై అవగహన కార్యక్ర మంలో భాగంగా పశ్చిమ బెంగాల్‌కు చెందిన 36 ఏళ్ల సంసున్ నహర్ బీబీ అనే మహిళకుడి ఛాతీలో ఏర్పడిన భారీ కణితిని సురక్షితంగా తొలగించి ఆమెకు కొత్త జీవితం అందించారు. అత్యాధునిక సాంకేతికత, నైపుణ్య వైద్య బృందం, అంతర్జాతీయప్రమాణాల చికిత్సా విధానాలతో సంక్లిష్ట క్యాన్సర్ శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ రవికుమార్‌రెడ్డి, డా.విశాల్ డాక్టర్ రాకేష్ కుమార్ డాక్టర్ ఉల్లాస్, డాక్టర్ దిలీప్, డాక్టర్ హబీబ్, డాక్టర్ కిషోర్, డాక్టర్ సమంత్, డాక్టర్ రాకేష్, డాక్టర్ గౌతమి, రవీంద్ర నాథ్ గరగ, సిఓఓ డా.మధుసూదన్‌రావు, మెడికల్ సూపరిం టెండెంట్, శ్రీవల్లి, సెంటర్ హెడ్‌లతో పాటు పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## నేడు శిల్పకళావేదికలో సిఎంకు సన్మాన సభ

**-మాదిగ ఎంప్లాయిస్ కోఆర్డీనేటషన్ కమిటీ**

**హైదరాబాద్, మార్చి 5,ప్రభాతవార్త:**
మాదిగ ఎంప్లాయిస్ కోఆర్డీనేటషన్ కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సన్మానసభ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపా రు. ఈమేరకు గురువారం విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం హైటెక్‌సిటీ శిల్పకళా వేదికలో మధ్యాహ్నం 12గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డికి జరిగే ఈ సన్మానసభకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి మాదిగ ఎంప్లాయిస్ పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

## నూతన ఎంఇఓ నిరంజన్‌కు శుభాకాంక్షల వెల్లువ

**నార్సింగి, మార్చి 5 ప్రభాతవార్త :** మణికొండ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్ గండిపేట మండల ఎంఇఓగా పదోన్నతి పొందారు. గురువారం ఆయన పదవీ బాధ్యతను చేపట్టారు. ఈ సందర్భంగా నిరంజన్‌ను మణికొండ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి తదితరులు ఎంఇఓకు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో కార్పోరేట్ స్థాయిలో విద్యాబోధన చేస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న నిరంజన్‌కు ఎంఇఓ పదవి రావడం చాలాసంతోషంగా ఉందన్నారు. పేద విద్యార్థులను మట్టిలో మాణిక్యాలుగా మారుస్తున్నారని వివరించారు. ఇన్నాళ్లు మణికొండ పాఠశాలలో కార్పోరేట్ స్థాయి విద్యను విద్యార్థులకు అందించారని,అలాగే ఇప్పు డు గండిపేట మండలం మొత్తం పాఠశాలలో కార్పోరేట్ స్థాయి విద్యను అందించేందుకు కృషి చేస్తారని నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఉపాధ్యయ వృత్తి చాలా పవిత్రమైందని, భావి భారత పౌరులను తయారు చేసే గురుతరబాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



ఎస్సైని సన్మానిస్తున్న బిజెపి నాయకులు

## ఎస్ఐని సన్మానించిన బిజెపి నాయకులు

**చేర్యాల, మార్చి 5,ప్రభాతవార్త :** ఇటీవల నూతనంగా చేర్యాల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అపూర్వ రెడ్డిని బిజెపి మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులుగౌడ్ ఆధ్వర్యంలో గురువారం పోలీస్‌స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూరుగు సురేష్‌గౌడ్, నర్ర మహేందర్‌రెడ్డి, కాశెట్టి పాండు, పోతుగంటి రామదాసు, ముచ్చంతుల సిద్ధారెడ్డి, మన్నె సత్యవర్ధన్, తౌట బాలరాజు, కొట్టే చంద్ర మౌళి, కాలకుంట్ల మనీష్,పోలోజు రవిచారి, బయ్యారపు యాదగిరి, సత్య నారాయణ, ముస్త్యాల శ్రీనివాస్, సాయికుమార్‌చారి, శివయ్య పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**సిద్దిపేట అర్బన్, మార్చి 5, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని రేణుకనగర్ ఎంపిపిఎస్ సిద్దిపేట అర్బనపాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డిఈవోగా అఖిల్, ఎంఈవోగా శివ ప్రసాద్, హెచ్ఎంగా సుమన్ పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్య బోధన చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నెబూరి సరళ , కిష్టయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలతో మెరుగైన దిగుబడులు



రైతులకు అవగాహన కల్పిస్తున్న బిటిటి కన్వీనర్ అనిల్‌కుమార్

**ములుగు, మార్చి 5 (ప్రభాతవార్త):** రైతులు కూరగాయల పంటలలో మెరుగైన దిగుబడులు సాధించడానికి నాణ్యమైన విత్తనాలను వినియోగించాలని నిపుణులు బిటిటి కన్వీనర్ అనిల్‌కుమార్ సూచించారు. గురువారం ములుగు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తెలంగాణ వ్యవసాయ శాఖ ఆత్మ ఆధ్వర్యంలో కూరగాయల పంటలలో సమగ్ర పంట నిర్వహణపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ కూరగాయల పంటల సాగులో సమతుల్య ఎరువులను వినియోగించడంతోపాటు జీవ ఎరువులు, జీవ కీటకనాశకాలు ఉపయోగించడం ఎంతో ముఖ్యమన్నారు. సమగ్ర పంట నిర్వహణ విధానాలు పాటించడం ద్వారా రైతులు ఖర్చులను తగ్గించుకొని అధిక దిగుబడులు పొందవచ్చని వివరించారు. హార్టికల్చర్ ఆఫీసర్ ఆశిష్ మాట్లాడుతూ పంటల సాగు పద్ధతులు, నర్సరీ నిర్వహణ, నేలపరీక్షల ప్రాముఖ్యత, నీటి నిర్వహణ, కీటక, రోగ నియంత్రణకు సంబంధించిన ప్రదర్శనలు నిర్వహించారు. రైతులు తమ సందేహాలను నిపుణులతో చర్చించి నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో ఆత్మ బిటిఎం దిలీప్‌కుమార్, ఏఈవో పృథ్వీ, ఏటిఎం క్రాంతి, పాల్గొన్నారు.

## ఛలో గన్‌పార్క్ గోడపత్రిక ఆవిష్కరణ



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న టియుకెవి రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి

**గజ్వేల్ టౌన్, మార్చి 5 (ప్రభాతవార్త):** తెలంగాణ ఉద్యమంలో చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిన మిలియన్ మార్చ్‌ను స్మరించుకుంటూ ఈనెల 10న గ్రేట్ మిలియన్ మార్చ్ దేను ఉద్యమకారుల జేఏసి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వేముల యాదగిరి అన్నారు. గురువారం గజ్వేల్ అంబేద్కర్ చౌరస్తాలో ఛలో గన్‌పార్క్ గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధనలో భాగంగా జరిగిన మిలియన్ మార్చ్ ఉద్యమం రాష్ట్ర చరిత్రలో కీలక మలుపు తిప్పిందని, ఆ ఉద్యమ స్ఫూర్తిని మరువకుండా తెలంగాణ అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు, ఉద్యమకారులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుకెవి రాష్ట్ర కన్వీనర్ కోయడ రాజేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు మైలారం కిరణ్, చదువుల వీరేష్, బుడిగె నర్సన్న, గిరిపల్లి మల్లేష్, లింగారెడ్డిపల్లి నందు, హనుమంతు, తుర్కపల్లి జాంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ

**హుస్నాబాద్ రూరల్, మార్చి 5, ప్రభాతవార్త :**

హుస్నాబాద్ పట్టణంలోని 12వ వార్డులో గురువారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి ... ్మ కొమురయ్య వార్డు కౌన్సిలర్ కేశబోయిన రమేష్ తో కలిసి భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల గృహ కలను నెరవేర్చే లక్ష ... ్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సొంత ఇల్లు కల్పించడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

# నేటి నుంచి శ్రీనల్ల పోచమ్మ తల్లి జాతర

### భక్తులను ఆకట్టుకుంటున్న బండ్ల ఊరేగింపు.. జంట నగరాలు, ఇతర రాష్ట్రాల నుంచి భక్తుల రాక

**కౌడిపల్లి, మార్చి 5, ప్రభాతవార్త:**

తునికి శ్రీనల్ల పోచమ్మతల్లి జాతర ఉత్సవాలు నేటి (శుక్రవారం) నుంచి నాలుగు రోజుల పాటు జరుగుతాయని ఆలయ ఇన్‌చార్జి ఈవో రంగారావు, సర్పంచ్ ధనలక్ష్మిశేఖర్ తెలిపారు. ఉత్సవాలకుగాను అమ్మవారి ఆలయాన్ని రంగురంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, విద్యుద్దీపాల కాంతులతోపాటు భక్తులకు చల్లటి నీడలు ఇచ్చే పచ్చటి పందిళ్లను ఏర్పాటు చేసి అందంగా ఆలయాన్ని అలంకరించినట్లు వారు చెప్పారు. 6వ తేదీ శుక్రవారం మొదటి రోజున ధ్వజారోహణము, అభిషేకం, గణపతి పూజ, రెండవ రోజు అగ్నిగుండాలు, భోనాలు, మూడవ రోజైన 8వ తేదీ అదివారం బండ్ల ఊరేగింపు, నాల్గవ రోజు 9 వ తేదీ సోమవారం చివర రోజున పాచి బండ్లు తిరుగుట, అమ్మవారి పల్లకి సేవ తదితర కార్యక్రమాలు జరుగుతాయని ఈవో రంగారావు, సర్పంచ్ ధనలక్ష్మి శేఖర్ తెలిపారు.



ఆలయం కొలువుదీరిన తునికి శ్రీనల్లపోచమ్మ తల్లి

**జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి...**

ప్రతి ఏటలాగా ఈ ఏడు ఆలయం వద్ద దుకాణాలకు, కొబ్బరికాయల విక్రయాలకు, పార్కింగ్, టెంట్, ఒడిబియ్యం తదితర ఆంశాలకుగాను దేవదాయ ధర్మదాయ శాఖ నిర్వహించిన వేలంపాటల ద్వారా రూ. 50 లక్షల ఆదాయం సమకూరిందని ఈవో రంగారావు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు చల్లటి పందిళ్లు, వైద్య శిబిరం, మూడచోట్ల వాహనాల పార్కింగ్, భోనాలను పెట్టి బోనాల నైవేద్యాలకుగాను ప్రత్యేకంగా షెడ్డు ఏర్పాటు చేయగా, ప్రధాన రహదారుల వెంట ప్రమాద సూచిక బోర్డులు, అలాగే విద్యుత్ సమస్య రాకుండా జనరేటర్ల ఏర్పాటు, 108 అంబులెన్సు తదితర వాటిని అందుబాటులో ఉంచి, మహిళలకు ప్రత్యేకంగా స్నానపు గదులు, దుస్తులను మార్చుకోవడానికి ప్రత్యేకమైన గదులు, తాగునీటి సమస్య రాకుండా సిబ్బందితోపాటు వలంటీర్లు తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు ఈవో తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తుప్రాన్ డిఎస్పీ పర్యవేక్షణలో నర్సాపూర్ సిఐ, స్థానిక ఎస్సై, ఇతర మండలాల ఎస్సైలతో పాటు 20 మంది కానిస్టేబుల్స్‌తో గట్టి బందోబస్తు నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. జాతరను సజావుగా జరిపించేందుకు విచ్చేసే అధికారులకు, పోలీస్ సిబ్బందికి, స్వచ్ఛందంగా సేవలు చేసేవారికి, ధర్మదాయ దేవదాయ సిబ్బందికి నాల్గురోజుల పాటు అన్నదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో తెలిపారు.

**జాతరకు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు రాక..**

తునికి శ్రీనల్ల పోచమ్మ జాతరను తిలకించి, ప్రత్యేక పూజలు చేయడానికి రాష్ట్ర మంత్రులు దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మెదక్ జిల్లా ఇన్‌చార్జిమంత్రి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ ఆంజిరెడ్డి, మల్క కొమురయ్య, యాదవ్ రెడ్డి, ఎంపి రఘునందన్‌రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసినిరెడ్డి, ఎమ్మెల్యేలు, దేవదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, డిసిసి అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణా గౌడ్ తదితరులు విచ్చేయనున్నట్లు ఈవో రంగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు, ఆలయ అభివృద్ధి ప్రణాళిక కమిటీ చైర్మన్లు, గ్రామ పెద్దలు బండ సాయాగౌడ్, కొండల్‌రెడ్డి, చల్ల మల్లేశం, నారాయణ రెడ్డి, శేఖర్, ప్రధాన అర్చకులు శివప్ప, రాజేశ్వర్, విఘ్నేష్, ఆలయ సిబ్బంది వెంకట్ రెడ్డి, ఇతర ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గృహప్రవేశం చేసిన దంపతులకు నూతన వస్త్రాలు అందజేస్తున్న నర్సారెడ్డి

## పేదోడి కళ్లల్లో సంతోషం చూడడమే ప్రభుత్వ లక్ష్యం

### -మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్, మార్చి 5 (ప్రభాతవార్త):** పేదవాడి కళ్ళల్లో సంతోషం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం కాగా, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్‌లో ఇందిరమ్మ ఇంటిని గృహ ప్రవేశం చేయించిన సందర్భంగా ఆయన ఏఎంసి చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు మహ్మద్ షరీఫ్, విఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేయగా, అందులో 80 శాతం లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సైతం లబ్ధిదారుల ఆర్థిక ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని వెంట వెంటనే బిల్లులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. సొంత స్థలం ఉన్న నిరుపేదలు నేరుగా తమను సంప్రదిస్తే ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తామని పేర్కొన్నారు. గజ్వేల్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని సాధ్యమైనంత వరకు నిధులు సాధిస్తూ వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుకు నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, నేతలు నాయిని యాదగిరి, గుంటుకు శ్రీనివాస్, నక్క రాములుగౌడ్, సమీర్, గాడిపల్లి శ్రీనివాస్, రామరాజు, కొండపోచమ్మ డైరెక్టర్ గుండు లక్ష్మణ్, నేత నాగరాజు, మామిడి సురేష్‌గౌడ్, గోపిశెట్టి అశోక్‌కుమార్, గుండు మల్లేశం, మహంకాళి చంద్రయ్య, పూజారి శ్రావణ్, పొద్దుటూరి వేణుగోపాల్, కదుళ్ల రామరాజు, గాడిపల్లి శ్రీనివాస్, జహంగీర్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, బద్రి, మంగలి పాండే తదితరులు పాల్గొన్నారు.

## అభినందన ఆయుష్‌ను పెంచుతుంది

### జస్టిస్ రాధారాణి

**రవీంద్రభారతి, మార్చి 5 ప్రభాతవార్త :** ఇంట్లో ఒక వంటచేస్తే, ఒక చీర కట్టుకుంటే అది బాగుందని చెపితే లేక చెప్పరేనని అడిగిమరీ అభినందనతో సంతోషిస్తామని, ప్రతీ మనిషికి మరొకరు భుజంతట్టి చెప్పే అభినందన అనేది ఆక్సిజన్ వంటిదని, ఆ ఉత్సాహం ఆయుష్‌ను పెంచుతుందని జస్టిస్ జి. రాధారాణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో అభినందన సంస్థ నల భైయేళ్ల పండుగ సంస్థ మహిళల ఆటపాట నృత్యాలతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, సంస్థను, వ్యవస్థాపకురాలు ఇ. భవానీలకు శుభాభినందనలు తెలిపారు. స్త్రీలు ఏ కార్యక్రమం నిర్వహించినా ఓ పండుగలా ఉం టుందన్నారు. ఈ సందర్భంలో స్త్రీ ఒక దేశాధినేత అయితే ఈకాలంలో యుద్ధాలవంటి ఉపద్రవాలు జరుగవని, ఇప్పుడు జరుగుతున్న యుద్ధాల వాతావరణం భయానకం గా కనిపిస్తుందని, ఇరాన్‌లోని ఒక బాలికల పాఠశాల మీ ద బాంబులువేస్తే 165మంది బాలికలు చనిపోవడం మన స్సును కలిచివేసిందన్నారు. స్త్రీ అధినేతలుంటే ఇలాంటి పనులు చేయరు, ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో అభినందన సాంస్కృతిక సాంఘిక సేవాసంస్థ నిర్వ హణలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో వి శ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణ అభినందనల తో ప్రముఖ సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం సభా ధ్యక్షతన అంగరంగ వైభవంగా జరిగిన అభినందన 40 వసంతాల పండుగకు ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ జి.రాధారాణి, విశిష్ట అతిథులు తనికెళ్ల భరణి, ప్రము ఖనటి కవిత, గౌరవ అతిథులు సంస్థ వ్యవస్థాపక కార్యద ర్శి డా. ఇ.భవాని, సురేఖామూర్తి తదితరులతో కలిసి జ్యోతిప్రకానంచేసి మాట్లాడారు. సభకు అభినందన ఇ.భ వాని స్వాగతం పలికారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా డా. శోభారాజు, డా. అనంతలక్ష్మి, డా. కె.వి. కృ ష్ణకుమారి, శిరోమణి వంశీరామరాజు, తిరుమల బ్యాం క్ ఛై ర్మన్ చంద్రశేఖర్‌లకు ఘనంగా ఆత్మీయసత్కారం కావిం చారు. సభకుముందు జరిగిన సినీ గానలహరి, నృ త్యప్రద ర్శన, మూడే నాటిక, అభినందన సంస్థ సభ్యుల చే మాన వజాతి మనుగడకే నృత్యం, మగువా మగువా నృత్యప్ర దర్శనలు ఆహుతులను మంత్రముగ్ధులను కావించాయి.

## నేడు ముస్లింలకు ఇఫ్తార్ విందు

### ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి
### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోగ చంద్రశేఖర్

**నర్సాపూర్, మార్చి 5, ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎమ్మెల్యే సునీతరెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం నర్సాపూర్‌లోని షాదిఖానాలో సాయంత్రం 6 గంటలకు ఉంటుందని తెలిపారు. ఇఫ్తార్ విందులో ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతరెడ్డి హాజరవుతారని చెప్పారు.

## చిన్నారిని హత్య చేసిన దోషులను అరెస్టు చేయాలి

**సైఫాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసికందు హత్య ఘటనపై దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది రజకులు గురువారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబే ద్కర్ విగ్రహం ఎదుట, సచివాలయం ఎదుట, లిబర్టి చౌరస్తా లో ఆందోళనలు చేపట్టారు. రజక వృత్తిదారుల సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో రజకు లు ప్లకార్డులు చేబూని పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రోడ్డు మీద బైఠాయించి ఆందోళన చేపట్టడానికి ప్రయత్నించగా పోలీసులు బలవంతంగా అడ్డుకుని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి పి. అశయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ ఈ కేసు విచారణలో నిర్లక్ష్యం వహించి, కేసును తప్పుదారి పట్టిస్తున్న డిఎస్పీ, సిఐ, ఎస్ఐ, గ్రామ సర్పంచ్, పెత్తందార్లలను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠినంగా చర్యలు తీసుకో వాలని వారు ప్రభుత్వాని న్ని కోరారు. అరెస్టు సందర్భంగా పోలీసులకు, సంఘం నాయకుల మధ్య తోపులాట, వాగ్వివా దం జరిగింది. దీంతో తీవ్రమైన ఉద్రిక్తత ఏర్పడింది. అలాగే రజకులు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన లు చేపట్టడంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు శ్రీరాంనాయక్, అశాలత ఉన్నారు.

## బడ్జెట్‌లో విద్యకు అధిక నిధులు కేటాయించాలి : ఎస్ఐఓ

**సైఫాబాద్, మార్చి 5 ప్రభాతవార్త:** వచ్చే బడ్జెట్ సమావేశాల్లో విద్య, విద్యార్థి సంక్షేమం, యువజనాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అ త్యంత ప్రాధాన్యత కల్పించాలని, విద్యా రంగంలో ఉన్న లోపాల ను సరిదిద్దడానికి నిర్ణయాత్మక విధానాలను రూపొందించాలని స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (ఎస్ఐఓ) కోరింది. ఈ మేరకు గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ గత బడ్జెట్‌లో ప్రభుత్వం విద్య, మైనార్టిల సంక్షేమా నికి నిధులు కేటాయించినప్పటికి వాటిలో గణనీయమైన నిధులు ఖర్చు చేయకుండా మిగిలిపోవడం, అమలులో అలస్యం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా రంగ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, ఉన్నత విద్యా సంస్థలకు మద్దతు ఇవ్వడా నికి కేటాయించిన నిధులను సకాలంలో పూర్తిస్థాయిలో వినియో గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫీజులు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు సకాలంలో ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఆనేక ఇబ్బందులకు గురవుతున్నారని, బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, విద్య హక్కు చట్టం సమర్థవంతంతగా అమలు చేయాలని, ప్రైవేటు విద్యా సంస్థల్లో పేద విద్యార్థులకు లభించే 25 శాతం సీట్లను అమలు చేయాలని, డిఎస్సీ ప్రక్రి యను వేగవంతం చేయాలని, ముఖ్యంగా ఉర్దూ మీడియంలో ఖాళీ గా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు.

## 31వ తేదీలోగా ఆస్తిపన్ను చెల్లిస్తే 30 శాతం వడ్డీ మాఫీ

**అడ్డగుట్ట,మార్చి 5 ప్రభాతవార్త:**

సికింద్రాబాద్ కంటో న్మెంట్ బోర్డు పరిధిలోని నివాసులకు ఈ నెల 31వ తేదీలోగా ఆస్తిపన్ను చెల్లించేవారికి 30 శాతం లేదా గరిష్టంగా రూ. 10 వేల వడ్డీ మాఫీ అమలు చేయనున్నట్లు బోర్డు సిఈఓ అర వింద్ కుమార్ ద్వివేదిఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదుపాయం ఈనెల 31లోపు ఆస్తిపన్ను చెల్లించే వారికి వర్తిస్తుందని తెలిపారు. ఆస్తి పన్ను బకాయి దారులంతా అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలన్నారు. కంటోన్మెంట్‌లో ఆస్తి పన్ను రూ.40 కోట్లు ఉండ గా, బకాయిలు దాదాపు 20 కోట్లు ఉన్నట్లు తెలిపారు.

## పేదింటి వధువుకు పుస్తెలు మెట్టెలు అందజేత

**చేర్యాల, మార్చి 5, ప్రభాతవార్త :** మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన తరిగొప్పుల సిద్దులు అనసూయల రెండవ కుమార్తె వివాహానికి ఎన్నారై నూనె(ఉత్కం) కవిత వీరేంద్ర పనికుమార్‌లు పుస్తెలు, మెట్టెలు పంపించగా, ఉత్తం భానుచందర్‌గౌడ్ రూ.2000తో పాటు పుస్తెలు, మెట్టలు గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో మిల్లాపురం వరేష్, ముస్కు శ్రీకాంత్, రమేష్ చారి, మొగుళ్ళ భాస్కర్, సాతెల్లి సుధాకర్, చింతల పవన్ పాల్గొన్నారు.

## బాధితురాలికి రూ. 3లక్షల ఎల్ఓసి అందజేత

**చిన్నకోడూరు, మార్చి 5, ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న పేదవారిని ఆదుకోవడానికి తనవంతు కృషిచేస్తున్నట్లు యువ నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గుండెపోటుతో బాధపడుతున్న ఓపేద కుటుంబానికి అండగా నిలిచి రూ.3 లక్షల ఎల్ఓసి ఇప్పించి గురువారం చిన్నకోడూరులోని బాధితురాలు జేరిపోతు ఎల్లవ్వ కుటుంబీకులకు అందజేశారు. తనవంతుగా ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడంతో పాటు రూ.3 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించిన వంగ రాజేశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కుండె తిరుపతి(బీరయ్య) తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**హుస్నాబాద్ రూరల్, మార్చి 5, ప్రభాతవార్త :** మండలంలోని పందిల్ల గ్రామానికి చెందిన సుధగోని కనుకవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న సర్పంచ్ తోడేటి రమేష్ వారి కుటుంబ సభ్యులకు క్వింటాల్ యాభై కిలోల బియ్యం గురువారం అందజేశారు. అందులో 50 కిలోల బియ్యం సర్పంచ్ రమేష్, మరో 50 కిలోల బియ్యం ఉప సర్పంచ్ పెండ్యాల సంపత్, 25 కిలోలు 1వ వార్డు సభ్యులు వేముల సుజాతశ్రీనివాస్, మరో ఇరవై ఐదు కిలోలు రెండవ వార్డు సభ్యులు పంతంగి సతీష్‌లు అందజేసినట్లు వారు వివరించారు. గ్రామంలో మృతుల కుటుంబాలను ఆదుకునే బాధ్యత ప్రజాప్రతినిధులుగా తమపై ఉందన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**కొల్చారం మార్చి 5 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పైతర గ్రామానికి చెందిన జాజుల సరితకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కును గురువారం గ్రామంలో అందజేశారు. ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అధిక ఖర్చులు కావడంతో బాధపడుతున్న ఆమెకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఈ ఆర్థిక సహాయం అందింది. నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకుడు యెల్లుగారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందన్నారు. ఆసుపత్రి ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి భూమేష్, వార్డు సభ్యులు దండం నవనీత సురేష్, మిద్దె లక్ష్మీ ... ్మనారాయణ, బట్ట స్వామి, ఆకుల కార్తీకరాజు, సొంగ గణేష్, చిప్ప రాములు, దూదేకుల ఇబ్రహీం, కుమ్మరి శివకుమార్, లబ్ధిదారు భర్త జాజుల కుమార్ పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాల దీక్షలో నిమ్మ రంగారెడ్డి



గోటితో ఒలిచిన తలంబ్రాలను రామరాజుకు అందజేస్తున్న నిమ్మ రంగారెడ్డి దంపతులు

**వర్గల్, మార్చి 5 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని నెంటూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నిమ్మ రంగారెడ్డి ప్రతిమ దంపతులు కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి భక్తిని చాటుకున్నారు. వడ్లను గోటితో ఒలిచి తలంబ్రాలుగా మార్చి శ్రీ రామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ మన చేతులతో ఒలిచి అందించే తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల సీతారాముల కళ్యాణానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. ప్రతి ఒక్కరు ఈ గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొనాలన్నారు.

## దోమడుగులో స్వయం పరిపాలన దినోత్సవం



స్వయం పరిపలన దినోత్సవంలోపాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

**గుమ్మడిదల మార్చి 5 ప్రభాతవార్త :** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు 3వ వార్డులో ఉన్న ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు సమాజం పట్ల అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, నాయకులుగా బాధ్యతలు తీసుకుని పాఠాలు చెప్పడం, పాఠశాల నిర్వహణలో పాల్గొనడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందించేలా కార్యక్రమం సాగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 3వ వార్డు కౌన్సిలర్ అభిషేట్టి రాజశేఖర్, 9వ వార్డు కౌన్సిలర్ మద్ది సోనీ శేఖర్ రెడ్డి, 18వ వార్డు కౌన్సిలర్ నర్సంపల్లి రాజీ రెడ్డి, 19వ వార్డు కౌన్సిలర్ బ్యాగరి వరలక్ష్మీ ... ్మ కృష్ణ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజం ఎలా పనిచేస్తుందో తెలుసుకోవడం విద్యార్థులకు ఎంతో అవసరమని తెలిపారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ధైర్యంగా ముందుకు సాగుతూ, జ్ఞానం మరియు కృషితో ప్రపంచాన్ని జయించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**ఐనాపూర్‌లో...**



స్వయం పాలనలో పాల్గొన్న విద్యార్థులు

**కొమురవెల్లి, మార్చి 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్ పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యబోధన చేశారు. డిఈవోగా రేవతి, హెచ్ఎంగా సాయి గౌతమ్‌లు వ్యవహరించారు.

## చిరుతపులిని చూసి భయాందోళనలో ప్రజలు

**అల్లాదుర్గం, మార్చి 5, ప్రభాతవార్త:** చిరుతపులి జనవాసాల్లోకి వచ్చేయడంతో పులిని చూసిన ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అల్లాదుర్గం కనుకుంట వారి వ్యవసాయ పరిసర ప్రాంతాల్లో గురువారం వ్యవసాయ పొలాల వద్ద ఉన్న రైతులకు చిరుతపుల్లి కానరావడంతో రైతులు భయాందోళనకు గురయ్యారు. ఇటీవల 161వ జాతీయ రహదారిపై చిరుపలి కనపించిన విషయం పాఠకులకు విధితమే. చిరుతపులి తరుచూ కానవస్తుండటంతో రైతులు వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు, ప్రజలు బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. అటవీశాఖ అధికారులు పులి సంచరిసర్తన్న ప్రాంతాలపై నిఘా పెట్టి చిరుతపులిని పట్టుకుని అడవుల్లో వదిలేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు వినతి చేస్తున్నారు.

# సాగునీరు అందించాలంటూ రైతుల ఆందోళన

**చిన్నకోడూరు, మార్చి 5, ప్రభాతవార్త :**

రంగనాయకసాగర్ ఎడమ కాలువ నుంచి ఎల్ఎస్ఎం 2 కాల్వ పనులు పూర్తి చేసి సాగునీటిని అందించాలని డిమాండ్ చేస్తూ మండల పరిధిలోని మాచాపూర్ రైతులు గురువారం రంగనాయకసాగర్ ప్రాజెక్టు ఇరిగేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఆందోళన చేపట్టిన రైతులకు బిఆర్ఎస్ నాయకులు జంగిటి శ్రీనివాస్, మాచాపూర్ సర్పంచ్ యాట సత్యలక్ష్మీ యాదయ్య, నాయకులు సుంచు ఎల్లయ్య సంఘీబావం ప్రకటించి మాట్లాడారు. రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచడానికి కరువు రాకుండా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు అహర్నిశలు కృషి చేసి సిద్దిపేట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిపోతున్నా భూసేకరణ, కాల్వ పనులు చేయకుండా సిఎం రేవంత్‌రెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఎస్ఎల్ఎం-2 కాల్వ పనులు పూర్తి చేసి చివరి రైతుకు సాగునీరు అందించాలన్నారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా రైతులు వేసిన యాసంగి పంట ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. కాల్వ పనులు పూర్తిచేసి సాగునీరు అందించకుంటే రాజీవ్ రహదారిపై రైతులతో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు సుంచు రత్నయ్య, సుంచు శ్రీనివాస్, సుంచు మనోజ్, కొమ్ము మల్లేష్, జేరిపోతుల రాములు, గాజుల మల్లయ్య, గాజుల చంద్రయ్య, కొయ్యడ నాగరాజు, సుంచు రాజు,సుంచు నర్సయ్య, గాజుల ఎల్లయ్య, మందపల్లి నర్సయ్య, చంద్రం, అశోక్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



రంగనాయకసాగర్ ఇరిగేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

# మహిళా ఉద్యోగులకు క్రీడల పోటీలు

-పాల్గొన్న కలెక్టర్ పి.ప్రావీణ్య



క్రీడలను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ, మార్చి 5, ప్రభాతవార్త:** టిఎన్జీవోస్ సంగారెడ్డి జిల్లాసంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా ఉద్యోగినుల కోసం వివిధ క్రీడాపోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మహిళా ఉద్యోగినులతో కలసి కలెక్టర్ క్యారమ్స్, చెస్ వంటి క్రీడలను ఆడి అందరినీ ప్రోత్సహించారు.

మహిళలలో ఐక్యత, ఆత్మవిశ్వాసం, ఆరోగ్యకరమైన పోటీభావన పెంపొందించేందుకు ఈక్రీడా కార్యక్రమాలు నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా మహిళా ఉద్యోగినులకోసం షటిల్ బ్యాడ్మింటన్, మ్యూజికల్ చైర్, క్యారమ్స్, చెస్ తదితర క్రీడలను నిర్వహించారు. మహిళా ఉద్యోగినులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం టిఎన్జీఎస్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ అలీ, జిల్లా కార్యదర్శి వేల్పూరు రవి ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్ర మహిళా కార్యదర్శి నిర్మల రాజకుమారి, సుధామణి సమన్వయంతో కార్యక్రమం ఘనంగా జరిగింది. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి రంగంలో మహిళలు ముందుకు రావాలని వారు పేర్కొన్నారు. క్రీడల్లో విజేతలైన మహిళా ఉద్యోగినులకు అభినందనలు తెలుపుతూ ఈ నెల 9న బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, సంక్షేమశాఖ అధికారి అఖిలేష్‌రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిణి లలితకుమారి టిఎన్జీవోస్ సంఘం అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, హెచ్‌డబ్ల్యుఓ రాష్ట్ర ఫోరమ్ అధ్యక్షులు భాస్కర్, పంచాయతీ సెక్రెటరీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బలరాం ప్రమోద్, సుధారాణి, నాగమణి, పద్మ, నర్సింలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశం, యాదవరెడ్డి, కృష్ణ, షకీల్ విజయ్‌కుమార్, రమేష్, నాగేశ్వరరావు, జగన్, వెంకట్, సాయి, నాల్గవ తరగతి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు షరీఫ్, నాగరాజు, వివిధశాఖల మహిళా ఉద్యోగినులు తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల ఇబ్బందులు గుర్తు ఎరగరా?



గుమ్మడిదల మున్సిపాలిటీ కార్యాలయం

**గుమ్మడిదల, మార్చి 5, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలకేంద్రంతో పాటు మున్సిపాలిటీ పరిధిలో ఆధార్ సెంటర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. తమ అవసరాల కోసం, పిల్లల చదువుల కోసం ఆధార్ తప్పనిసరి అని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. దీంతో ప్రజలు ఆధార్ కోసం నానా తిప్పలు పడుతున్నారు. ఆధార్ కార్డు కోసం నానా అవస్థలు పడుతూ హైదరాబాద్ వెళ్లాల్సి వస్తుంది. ఒక్క రోజుతో అయ్యే పని కాదు రోజుల తరబడి పనిపాటలు వదిలేసి తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. మున్సిపాలిటీగా గుమ్మడిదల ఏర్పాటు చేసినప్పటికీ ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయడంలో అధికారులు, పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఆధార్ సెంటర్ లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థుల చదువులు, పెన్షన్లు, గ్యాస్ సబ్సిడీలు, బ్యాంకు ఖాతా తెరిచే పని ఏ అంశానికైనా ఆధార్ అవసరం. నిత్యం పనికి వెళ్లే కార్మికులు, కూలీలు తమ రోజువారీ కూలీ పని వదిలేసి ఆధార్ సర్వీసుల కోసం రోజుల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. ఆధార్ కేంద్రం లేకుండా ఇబ్బందులు పడుతున్నామని, ప్రజల కనీస అవసరాలను అధికారులు గుర్తించి, తక్షణమే ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు కొన్ని సంవత్సరాల క్రితం గ్రామ పంచాయతీలోనే ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసి కొన్ని రోజులకే పరిమితం చేసి తీసేసారు. గుమ్మడిదలలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని పలువురు పలుమార్లు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. తక్షణమే ఆధార్ ఏర్పాటు కోసం జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకుపోయి సమస్యను పరిష్కరించాలని పలు గ్రామాల్లోని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## భక్తుల ఇంటికే శ్రీసీతారాముల తలంబ్రాలు

-ఆర్టీసి ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ డి.శ్వేత



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్టీసి ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్

**జహీరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** ఈ నెల 27వ తారీఖున భద్రాచలంలోని శ్రీసీతమ్మతల్లితో శ్రీకోదండ రాముడి కళ్యాణమహోత్సవంలో వినియోగించిన తలంబ్రాలను భక్తుల ఇంటికి తరలించేందుకు జహీరాబాద్ ఆర్టీసి నడుం బిగించిందని ఆర్టీసి ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ డి.శ్వేత పేర్కొన్నారు. తలంబ్రాలు అందుకోవాలనుకునే భక్తులు లాజిస్టిక్ కౌంటర్లో, ఆర్టీసి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ ద్వారా పొందవచ్చున్నారు. ఒక ప్యాకెట్ తలంబ్రాలకు 151 రూపాయలను చెల్లించి బుక్ చేసుకోవాలని భక్తులకు సూచించారు. పూర్తివివరాలకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ 80967451 / 9154298652 లేదా ఆర్ఎం కార్యాలయం 9154298674లను సంప్రతించాలని డి.శ్వేత సూచించారు.

## న్యాల్‌కల్ డిసిసిబి బ్యాంక్‌లో ఎటిఎం సేవలు



ఎటిఎం సేవలను ప్రారంభిస్తున్న బ్యాంక్ అధికారులు

**న్యాల్‌కల్, మార్చి 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని డిసిసిబి బ్యాంక్‌లో గురువారం ఎటిఎం సేవలను బ్యాంక్ సిఈఓ సురేష్‌కుమార్, జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌లు వినియోగదారుల హర్షధ్వానాల మధ్య ప్రారంభించారు. బ్యాంక్‌లో ఏర్పాటు చేసిన ఎటిఎంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇన్నాళ్లు బ్యాంక్‌లో ఎటిఎం సేవలు లేక ఖాతాదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ఎటిఎం సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. కార్యక్రమంలో డిసిసిబి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకటేశం, బ్యాంక్‌మేనేజర్ ధనుంజయ, న్యాల్‌కల్ సొసైటీ మాజీచైర్మన్ సిద్దలింగయ్య స్వామి, నాయకులు భాస్కర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, బ్యాంక్ ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళాసంఘం భవన నిర్మాణానికి శ్రీకారం



భవన నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న సర్పంచి కీర్తనప్రభాకర్

**ఝరాసంగం. మార్చి 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కప్పాడ్‌గ్రామంలో మహిళాసంఘం భవన నిర్మాణానికి గ్రామసర్పంచి కీర్తనప్రభాకర్, ఉపసర్పంచి బీరాదర్ లక్ష్మీసురేష్‌లు గురువారం భూమిపూజా కార్యక్రమాలు నిర్వహించి భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు హన్మంత్‌రావుపాటిల్ మాట్లాడుతూ మహిళాసంఘాల సభ్యులు ఇకనుంచి తమ సమావేశాలను కొత్తగా నిర్మితమయ్యే భవనంలో జరుపుకోవచ్చున్నారు. గ్రామాభివృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలన్నారు. గ్రామంలో జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్‌శెట్కార్ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీకేతకి ఆలయకమిటీ డైరెక్టర్ మల్లప్పపాటిల్, మాజీసర్పంచి నందప్పపటేల్, కాంగ్రెస్‌నాయకులు సంగ్రామ్‌పటేల్, వేణుగోపాల్, డప్పూర్ సంగమేశ్, శ్రీకాంత్‌రెడ్డి, మారుతిరావుపాటిల్, రాజుస్వామి, సుభాష్, బస్వరాజ్‌పటేల్, సయ్యద్ షకీల్, నవాజ్‌రెడ్డి, రాఘవేందర్, గోపాల్, సంగమేశ్వర్, వార్డు సభ్యులు మొల్ల మౌలానా, మంగలి సుధాకర్, మ్యాతరి మహేష్, గ్రామ మహిళాసంఘం అధ్యక్షురాలు బి.అనిత, కార్యదర్శి సుకన్య, విఓఎ ఖాజా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి

-సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

**కంది, మార్చి 5, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం అంబానిలాంటి వారి బడా కార్పొరేట్ సంస్థలకు రాయితీలు కల్పిస్తూ దేశ ఆర్థికవ్యవస్థను నీరుగారుస్తూ నిరుద్యోగాన్ని పెంచుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు విమర్శించారు. సిపిఎం ఆధ్వర్యంలో గురువారం కందిలో జరిగిన సమావేశంలో జయరాజు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతాంగాన్ని దివాలా తీసేలా పరిపాలన సాగిస్తోందని విమర్శించారు. సిపిఎం ఆధ్వర్యంలో అన్ని మండలాల్లో రైతు, కార్మిక వ్యతిరేకవిధానాలు ప్రచార క్యాంపెయిన్ నిర్వహిస్తామని, పాతపద్ధతిలోనే ఉపాధిహామీ పనులను కొనసాగించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ఎం.నర్సింలు, మండల కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు శేఖర్, నర్సిములు, అర్జున్‌లు పాల్గొన్నారు.

## ఇరక్‌పల్లిలో కుస్తీ పోటీలు

**నాగల్‌గిద్ద, మార్చి 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఇరక్‌పల్లిలో కొనసాగుతున్న రడగంబమాత జాతరను పురస్కరించుకుని గురువారం కుస్తీపోటీలు నిర్వహించారు. కుస్తీపోటీల్లో పాల్గొనేందుకు పొరుగురాష్ట్రమైన కర్ణాటకప్రాంతంతోపాటు నియోజకవర్గంలోని ఆయాప్రాంతాల నుంచి మల్లయోధులు తరలివచ్చి కుస్తీపడ్డారు. కుస్తీపోటీల్లో విజేతలుగా నిలిచిన మల్లయోధులకు జాతర నిర్వాహకులు బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో సర్పంచి శాంతప్ప, నాయకులు విఠల్‌రావుపటేల్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధికసాంద్రత పద్ధతితో దిగుబడి పెంచుకోవచ్చు

-జిల్లా వ్యవసాయ అధికారిణి రమాదేవి



రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారులు

**చౌటకూరు, మార్చి 5, ప్రభాతవార్త:** యాంత్రీకరణతో పంట సాగుఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చని జిల్లా వ్యవసాయ అధికారిణి రమాదేవి అన్నారు. మండలకేంద్రమైన చౌటకూరులోని రైతువేదికలో అధికసాంద్రత పత్తిపంటపై శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి రమాదేవి మాట్లాడుతూ అధికసాంద్రత పద్ధతితో మొక్కల ఎత్తు తగ్గించి పూత బాగా వచ్చిన ప్రతి మొక్కకు కాయల సంఖ్య పెంచుకోవచ్చన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ సాధారణ పత్తిసాగు కంటే అధిక సాంద్రత పత్తిసాగు పద్ధతిలో సాగు చేసుకుంటే మేలైన దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.అరుణ, ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ ఎ.నిర్మల, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ జె.వీరన్న, ఏఓ ప్రవీణ, సర్పంచి పార్కల రాంరెడ్డి, ఎఎఓలు దత్తురాజ్, యంగ్ ప్రొఫెసనల్-1 శ్రీకాంత్, కె.ఆకాశ్, మల్లికార్జున్‌గౌడ్, కొల్కూరి మొగులయ్య, మాణిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేళ్ల చెరువులో డీప్ క్లీనింగ్



మేళ్ల చెరువును పరిశుభ్రం చేస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, మార్చి 5, ప్రభాతవార్త:** తెల్లాపూర్ పరిధిలోని మేళ్ల చెరువు డీప్ క్లీనింగ్ కార్యక్రమాన్ని గురువారం తేన గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. మేళ్ల చెరువులో పేరుకుపోయిన ప్లాస్టిక్, ఇతరచెత్తను తొలగించి చెరువు పర్యావరణాన్ని పునరుద్ధరించేందుకు, నీటి ప్రవాహాన్ని మెరుగుపర్చడం, చెరువు కాలుష్యానికి గురికాకుండా డీప్ క్లీనింగ్‌ను ప్రారంభించామని తేన బాధ్యులు పేర్కొన్నారు. చెరువు డీప్ క్లీనింగ్‌కు అన్నివర్గాల ప్రజలు తమవంత సహకరించాలని తేనా అధ్యక్షులు ఈశ్వరగారి రమణ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు దీప్తిరెడ్డి, రవికిరణ్, మాజీ సర్పంచి కుమార్‌గౌడ్, మాజీ సొసైటీచైర్మన్ బుచ్చిరెడ్డి, నాయకులు సి.ప్రభాకర్‌రెడ్డి, నర్సింహులు, రాజేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రజినీకుమారి

**రామాయంపేట, మార్చి 5, ప్రభాతవార్త:** రామాయంపేట మండలంతో పాటు గ్రామస్థాయి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై గురువారం తహసీల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో తహసీల్దార్ రజనీకుమారి రాష్ట్రప్రభుత్వం సూచించిన 99రోజుల ప్రణాళికను అన్నిగ్రామాల అధికారులకు వివరించారు. మండలంలోని 16గ్రామ పంచాయతీలతోపాటు, రామాయంపేట మున్సిపాలిటీలోసైతం ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతిప్రణాళికను అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రామాయంపేట తహసీల్దార్ రజనీకుమారితోపాటు మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి షాజీలుద్దీన్, వివిధశాఖాధికారులు పాల్గొన్నారు.

## శంశల్లాపూర్‌లో స్వయం పాలన



శంశల్లాపూర్‌లో స్వయంపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

**న్యాల్‌కల్, మార్చి 5, ప్రభాతవార్త:** మండలపరిధిలోని శంశల్లాపూర్ గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. జిల్లా విద్యాధికారిగా క్రిష్ణ, మండల విద్యాధికారిగా నిహాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వైష్ణవి, ఉపాధ్యాయులుగా భవాని, వరూధిని, ఆశారాణి, వర్షిణి, రజియా, అంజలి, శరత్, తిప్పన్న, దర్శన్‌లు ఒక రోజు బాధ్యతలు నిర్వహించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయకుమారి, కవితా నందిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కౌన్సిలర్ హామీ



సమస్యలు తెలుసుకుంటున్న కౌన్సిలర్ మహమ్మద్ ఖాజా నవాజోద్దీన్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, మార్చి 5, ప్రభాతవార్త:** సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఆరవవార్డు కౌన్సిలర్ మహమ్మద్ ఖాజా నవాజోద్దీన్ గురువారం వార్డులో పర్యటించి స్థానికులనుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులో నెలకొన్న పలుసమస్యలను స్థానికులు కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లారు. తాగునీరు డ్రైనేజీ రోడ్లకు ప్రాధాన్యతనిస్తూ ప్రణాళికాబద్ధంగా సమస్యలను పరిష్కారం చేస్తానని కౌన్సిలర్ మహమ్మద్ ఖాజా నవాజోద్దీన్ స్థానికులకు హామీ ఇచ్చారు. శనివారం జరిగే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సమస్యలను ప్రస్తావిస్తానని ఆయన తెలిపారు.

# పరిశ్రమల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి

-జిన్నారంలో జడ్పిహెచ్ఎస్ భవన ప్రారంభం

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి



జిన్నారంలో జిల్లా పరిషత్తు భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దృశ్యం

**జిన్నారం, మార్చి 5, ప్రభాతవార్త:** అభివృద్ధి కార్యక్రమాల్లో పరిశ్రమలు మరింత బాధ్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మున్సిపల్ కేంద్రంలో న్యూలాండ్ పరిశ్రమ సహకారంతో రూ.57 లక్షల వ్యయంతో నిర్మించిన జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్త భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక వసతులతో అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి కుటుంబాలకు, ప్రాంతానికి మంచిపేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, పరిశ్రమలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరిచే దిశగా చేపడుతున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్లు, పరిశ్రమ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలి

-ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం



సమావేశంలో మాట్లాడుతున్న నరోత్తం

**జహీరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణం దినదినాభివృద్ధి చెందుతూ భారీగా విస్తరించడంతోపాటు మున్సిపాలిటీలో శివారుగ్రామాలుసైతం విలీనంకావడంతో ట్రాఫిక్ సమస్య తాండవిస్తున్నందున పట్టణంలో ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌ను ఏర్పాటు చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీచైర్మన్ నరోత్తం ప్రభుత్వానికి సూచించారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో నరోత్తం మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణంమీదుగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలనుంచి భారీసంఖ్యలో వాహనాలు వస్తూ, పోతూ ఉంటాయన్నారు. జహీరాబాద్ పట్టణం వాణిజ్యకేంద్రంగా విలసిల్లుతోందని, జహీరాబాద్ ప్రాంతంలో పలుపరిశ్రమలు కొనసాగుతున్నందున పట్టణంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటుచేయాలని నరోత్తం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శివకుమార్, ఎస్.గోపాల్‌లు తదితరులు పాల్గొన్నారు.

## తారా కళాశాలలో జాతీయ సదస్సు



పోస్టరును ఆవిష్కరిస్తున్న అధికారులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, మార్చి 5, ప్రభాతవార్త:** తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో జీవశాస్త్రం, కంప్యూటర్ విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సును ది ఫ్యూచర్ ఆఫ్ లైఫ్ సైన్స్: కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్, బయోలాజికల్ రీసెర్చ్ అనే అంశంపై నిర్వహించడం జరుగుచున్నదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ గురువారం తెలిపారు. సదస్సు మొదటిరోజు ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణరాష్ట్ర ఉన్నతవిద్యా విభాగం సంయుక్త డైరెక్టర్లు అయిన ప్రొ. బాలాభాస్కర్, ప్రొ. రాజేందర్‌సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై, జాతీయ సదస్సుకు సంబంధించిన పోస్టరును రిలీజ్‌చేశారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ కళాశాలకు చెందిన అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ నాగప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ మిథున్‌కుమార్ రాథోడ్, అధ్యాపక బృందము పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్లు వేయాలి



స్పీడ్ బ్రేకర్లు వేయాలని నిరసన వ్యక్తంచేస్తున్న గ్రామస్థులు

**చిన్నశంకరంపేట, మార్చి 5, ప్రభాతవార్త:** మండలపరిధి చెన్నాయిపల్లిలోని ప్రాథమిక పాఠశాల వద్ద వాహన వేగాన్ని నియంత్రించాల్సిన స్పీడ్‌బ్రేకర్లను ఏర్పాటుచేయాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు. ఈసందర్భంగా గురువారం నిరసన వ్యక్తంచేశారు. వారు మాట్లాడుతూ గవ్వలపల్లి నుండి అక్కన్నపేట వరకు ప్రధాన రహదారి అని, రోడ్డుకు దగ్గరలో ఉన్న పాఠశాలకు ప్రహరీ గోడ కూడా లేదని, వాహనాలు వేగంగా వెళ్లడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమకు ఇదే రోడ్డువెంట భారీవాహనాలు వెళ్తుంటాయన్నారు. విద్యార్థుల భద్రతదృష్ట్యా పాఠశాల ముందు స్పీడ్ బ్రేకర్లను వేయాలని కోరుతున్నారు.

## సురక్షిత త్రాగునీరు అందించడానికి కృషి




స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను సన్మానిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, మార్చి 5, ప్రభాతవార్త:** మండల పరిధి మదూర్ గ్రామంలో సురక్షిత త్రాగునీటిని అందించడానికి కృషిచేస్తామని సేవ్ వాటర్ నెట్‌వర్క్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సభ్యులు తెలిపారు. గురువారం మదూర్‌లో సింగపూర్ నుండి వచ్చిన ప్రతినిధులు పర్యటించారు. మంచి నీటి ట్యాంకులకు ఆటోమేటివ్ క్లోరోనేషన్ ఆన్‌లైన్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసి నీటిలోని బ్యాక్టీరియాను తొలగించి ఇంటింటికి నీరు చేరేవరకు రక్షితంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా తమగ్రామాన్ని ఎన్నుకున్నందుకు సర్పంచి దివ్యభారతిగౌడ్ సింగపూర్ నుండి వచ్చిన ప్రతినిధులను, సేవ్ వాటర్ నెట్‌వర్క్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు లింగంగౌడ్‌లు పాల్గొన్నారు.